క్లుప్తంగా

ఆలిండియా బంజారా సేవా సంఘం గ్రామ కమిటీల ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

నిజామాబాద్‌నాగారం: ఆలిండియా బంజారా సేవా సంఘం గ్రామీణ స్థాయిలో విస్తృతంగా బలోపేతం చేయడానికి జిల్లాలో ఈనెల చివరి లోపు గ్రామీణ, మండల స్థాయిలో ఎన్నికలు నిర్వహించేందుకు కమిటీలను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా నాయకుడు కేతావత్ యాదగిరి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గ్రామీణ,మండల స్థాయిలో కమిటీల పూర్తయిన తర్వాత జిల్లా స్థాయిలో నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో బాబురావు నాయక్,లక్ష్మణ్ నాయక్,వెంకట్‌రామ్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో టీయూసీఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను సోమవారం నాయకులు ఆవిష్కరించారు. ఈ నెల 19న సిరికొండలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలన్నారు. నాయకులు రామకృష్ణ, కిశోర్, లింబాద్రి, నారాగౌడ్, రాములు, కిరణ్, అనీస్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌కు పరామర్శ

సిరికొండ: మండలంలోని తూంపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములునాయక్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. చైర్మన్ మనవడు ఇటీవల మృతి చెందాడు. చైర్మన్‌ను, ఆయన కుమారుడు రఘును ఓదార్చారు. రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, రాంచందర్ రెడ్డి, లక్ష్మణ్, మోజీరాం, గౌసొద్దీన్, ఆకుల జగన్, సంతోష్‌నాయక్, జీవన్‌నాయక్, బుచ్చన్న, శ్రీధర్, కిశోర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్ నాగారం: నగరంలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన భాగ్యలక్ష్మి కుమార్తె అనారోగ్యానికి గురికాగా శ్రీలక్ష్మి చేయూత సేవా సమితి సభ్యులు ఆదివారం రాత్రి రూ. పదివేల ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు బంగారి శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీనివాస్, సీహెచ్ భూషణ్‌చారి, వేణుగోపాల్‌రావు, రవీందర్, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



ఖలీల్‌వాడి:యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై గంగాధర్ సూచించారు. నగరంలోని నాగారం, వర్ని చౌరస్తా లో మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటిపై స్థానికులకు,యువతకు అవగాహన కల్పించారు. కాలనీవాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సుజుకి యాక్సెస్ కొత్త వాహనం ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: నగరంలోని ప్రగతినగర్‌లో ఉన్న సారంగ సుజుకి షోరూంలో సోమవారం సుజుకి యాక్సెస్ 125 ఆర్‌సీటీఎఫ్‌టీ అనే కొత్త మోడల్ వాహనాన్ని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ సోమానీ, జనరల్ మేనేజర్ ముప్పెడ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

తీర్మాన పత్రాలపై సంతకాలు పెట్టకుండా ఇబ్బందులు



మోపాల్: ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా గేదెలు, గొర్రెల షెడ్డు మంజూరు కోసం దరఖాస్తు చేసుకునేందుకు తీర్మాన పత్రాలపై సంతకాలు పెట్టకుండా ఎంపీడీవో, జీపీ కార్యదర్శి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బైరాపూర్ పాడి రైతులు ఆరోపించారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. పాడి రైతులు జలంధర్, బి లాలు, ప్రవీణ్, రామా, కిరణ్‌కుమార్, పీర్‌సింగ్, నరేందర్, గమీరా బాయి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పద్మవ్యూహంలో ఇందూరు

ట్రాఫిక్ చిక్కులు

- అక్రమ పార్కింగ్, తోపుడు బండ్ల వ్యాపారాలతో కనిపించని ఫుట్‌పాత్‌లు
- రోడ్లపైనే నడుస్తున్న ప్రజలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



బస్టాండ్ ప్రాంతంలో రోడ్లపై నిలిపిన వాహనాలు



నగరంలో రోడ్లపై నిలిపిన ఆటోలు, తోపుడు బండి

సుభాష్‌నగర్: ట్రాఫిక్ సమస్యతో ఇందూరు నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పద్మవ్యూహంలో నుంచి బయట పడేందుకు నరకయాతన పడుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ తోపుడు బండ్ల వ్యాపారాలు, అక్రమ పార్కింగ్‌లతో ఫుట్‌పాత్‌లు కానరాకుండా పోయాయి. దీంతో ప్రజలు రోడ్లపైనే నడుస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఫుట్‌పాత్‌లు మాయం..

జిల్లా కేంద్రంలో ఎక్కడా ఫుట్‌పాత్‌లు కనిపించడం లేదు. ప్రధానంగా ఖలీల్‌వాడి, కుమార్‌గల్లి, పూసల గల్లి, బస్టాండ్, రైల్వేస్టేషన్, కంఠేశ్వర్, గంజ్ రోడ్, వీక్లీ బజార్, వినాయక్‌నగర్, సుభాష్‌నగర్, శ్రీనగర్ కాలనీ, ప్రగతి నగర్, హైదరాబాద్ రోడ్, ఆర్మూర్ రోడ్‌పై అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మారింది. ఖలీల్‌వాడి, బస్టాండ్, రైల్వేస్టేషన్, వీక్లీబజార్, హైదరాబాద్ రోడ్, ఆర్మూర్ రోడ్లపై తోపుడు బండ్ల వ్యాపారం జోరుగా సాగుతోంది. దీంతో ఈ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు లేక పాదచారులు రోడ్లపైనే నడుస్తున్నారు.

మార్పులు అవసరం..

నగరంలో సుమారు 5 లక్షల మంది నివసిస్తున్నారు. నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం నిజామాబాద్‌లో 1972 మాస్టర్ ప్లాన్ అమలవుతోంది. కొన్ని రోడ్లు మినహా మిగతావన్నీ చిన్నగా ఉన్నాయి. రోడ్ల విస్తరణకు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం ఎలాంటి చొరవ తీసుకోకపోవడం, గడిచిన 15 ఏళ్లలో వాహనాల వినియోగం విపరీతంగా పెరగడం ట్రాఫిక్ ఇక్కట్లకు కారణమవుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రధానంగా వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాటు, వన్ వే, రోడ్లపై నుంచి తోపుడు బండ్ల వ్యాపారాల తొలగింపు, అక్రమ పార్కింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ తదితర మార్పులు చేయాలని అభిప్రాయపడుతున్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చాలి



నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. వాహనం నడపాలంటేనే భయమేస్తుంది. ఖలీల్‌వాడి, కుమార్‌గల్లి, వీక్లీమార్కెట్‌లో వాహనం నిలపడానికి కూడా స్థలం లేదు. తోపుడు బండ్లతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చాలి.

– రచ్చ ఆనంద్, బోర్గాం(పి)

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



మెంట్రాజ్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం రైతుల కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతు వేదికల్లో ప్రారంభమైన 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి రైతువేదిక లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని ప్రసంగించారు.ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రుణమాఫీ చేసి చూయించిందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. అయినా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి పి యోహాన్, ఎంపీడీవో బుక్య లింగం నాయక్, కాంగ్రెస్ నాయ కులు ధర్మాగౌడ్, నరేందర్, నరేశ్, ఏఈవోలు, సొసైటీ చైర్మన్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండలంలోని గడ్కోల్, పెద్ద వాల్గోట్ గ్రామాల్లో ఉన్న రైతు వేదికల్లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగోరావు, తహసిల్దార్ రవీందర్రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాకారం రవి, ఎర్రన్న, నర్సయ్య, నర్సారెడ్డి, దేగం సాయన్న, రామ్ రెడ్డి, నర్సారెడ్డి, చల్ల రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అనుమతి పొందిన పాఠశాలల్లోనే చేర్పించాలి

నిజామాబాద్ అర్బన్: విద్యార్థుల తల్లిదండ్రులు అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులను చేర్పించాలని డీఈవో అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను జాయిన్ చేసే ముందు పాఠశాల వివరాలను తెలుసుకోవాలన్నారు. అనుమతి లేని పాఠశాలలో చేర్పిస్తే దానికి తల్లిదండ్రులే బాధ్యులని పేర్కొన్నారు.

బోనస్ డబ్బులు వెంటనే జమచేయాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బోనస్ డబ్బులను వెంటనే జమ చేయాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ ఇందూరు జిల్లా కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ అంకిత్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సాయారెడ్డి, నారాయణరెడ్డి, భూమారెడ్డి, దశరథ్‌రెడ్డి, వినయ్ కుమార్, సూర్య రెడ్డి, పాండురంగారావు, రైతులు పాల్గొన్నారు.

భూమి కబ్జా చేసిన డీలర్‌పై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి శివారులో ఉన్న 21 గుంటల దేవుని మాన్యం భూమిని కబ్జా చేసిన రేషన్ డీలర్ ఒడ్డెం నర్సయ్యపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్, నిజామాబాద్ ఆర్డీవో, డిచ్‌పల్లి తహసీల్దార్లను కలిసి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ మాట్లాడుతూ.. తాతల కాలం నుంచి ఊడల పెద్దమర్రి చెట్టు వద్ద గ్రామస్తులు వన భోజనాలు, పండుగలు జరుపుకునేవారని తెలిపారు. కబ్జాకు గురైన 21 గుంటల భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. అలాగే రేషన్ సరుకుల సరఫరాలో అక్రమాలకు పాల్పడుతున్న నర్సయ్య డీలర్ షిప్‌ను రద్దు చేయాలని గ్రామస్తులు కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశారు.

భూభారతితో సమస్యలు పరిష్కారం



ధర్పల్లి: భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ శాంత అన్నారు. మండల కేంద్రంలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించారు. ఆర్ఐ రాజేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రూరల్ తహసీల్దార్ అనురుద్ అన్నారు. సోమవారం నగరంలోని రూరల్ పరిధిలో మల్కాపూర్ (ఏ)లో నాయబ్ తహసీల్దార్ వినయ్‌సాగర్ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొక్లెయిన్ పట్టివేత

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామ పరిధిలోని కప్పల వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పొక్లెయిన్‌ను సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై ఎల్ రామ్ తెలిపారు. పొక్లెయిన్‌ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సార్వత్రిక సమ్మె బుక్‌లెట్ విడుదల

నిజామాబాద్ సిటీ: ఐక్య వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వమించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు బుక్‌లెట్‌ను విడుదలచేశారు. సోమవారం జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, బుచ్చయ్య, రమేశ్, నరేశ్, అజయ్, సురేశ్, విజయ, ప్రకాశ్ పాల్గొన్నారు.

గుజరాత్ మృతులకు ఘననివాళి



నిజామాబాద్ రూరల్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమానప్రమాదంలో మృతిచెందిన వారికి కుర్మ యువచైతన్య సమితి గల్ఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుర్పించారు. సభ్యులు పెద్దిరవికుమార్, చంద్రశేఖర్, పవన్‌సాయి, సాగర్,రాములు, సుకేష్, హరీశ్, శ్రీనివాస్, కిషన్, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గైండ్ల చిన్నారెడ్డి, అర్గుల్‌లో జైడి రాజారామ్ ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, నాయకులు శేఖర్ గౌడ్, చిన్నారెడ్డి, చిన్న సాయి రెడ్డి, నర్సారెడ్డి, పురుషోత్తం రెడ్డి, విఠల్ తదితరులు ఉన్నారు.

నేటి చిత్రం



కంకర తేలిన ముల్లంగి(బి)-దూస్‌గాం వెళ్లే బీటీ రోడ్డు

కంకర తేలిన బీటీ రోడ్డు

డిచ్‌పల్లి: మండలంలోని ముల్లంగి(బి) గ్రామం నుంచి దూస్‌గాం వెళ్లే బీటీ రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. కంకర తేలిన రోడ్డుపై తరచూ ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– డిచ్‌పల్లి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

అమరుల త్యాగాలను స్మరించుకోవాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

సిరికొండ: పేద ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలో రైతాంగ పోరాటయోధుడు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నాయక్‌వాడి నర్సయ్య సంతాప సభను సోమవారం నిర్వహించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాంసాగర్ ఆయకట్టు రక్షణ, సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని, పంటలకు గిట్టుబాటు ధర, విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాల్లో నర్సయ్య కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మల భూమేశ్, ఎల్లయ్య, గులాం హుస్సేన్, సంజీవ్, చిన్న గంగాధర్, నర్సాగౌడ్, పెద్దరాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం



మంజూరు పత్రాలు అందజేస్తున్న సభ్యులు

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని డిచ్‌పల్లి మాజీ సర్పంచ్ బూస సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో 21 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఖిల్లా రామాలయకమిటీ చైర్మన్ జంగం శాంతయ్య, మాజీ సర్పంచ్ ఏజీదాస్, పంచాయతీ కార్యదర్శి వినయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేరు లింగం, దాసరి అశోక్, గడ్డం రజిత, వినయ్, ఆకుతోట మానస, జితేందర్, జైపాల్, దాసు, దేవీదాస్‌రావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మానాల మోహన్‌రెడ్డి



నిజామాబాద్‌అర్బన్/ నిజామాబాద్ లీగల్: నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టి వినయ్ కృష్ణరెడ్డిని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయావార్ రాజేశ్వర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు వేణు రాజ్, శేఖర్, రవి, గంగారెడ్డి, కౌశిక్ పాల్గొన్నారు.

పవర్ పెట్రోల్‌తో పర్యావరణ కాలుష్యం తగ్గుముఖం

నిజామాబాద్ రూరల్: పవర్ పెట్రోల్‌తో పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని నగరంలోని పి.లక్ష్మి కాంత్‌రావు అండ్ సైన్స్ పెట్రోల్‌బంక్ ప్రొప్రైటర్ దిగంబర్ పవర్ అన్నారు. రెండు వారాలుగా వినియోగదారులకు రూ. 250 పవర్ పెట్రోల్ పోసుకున్న వారికి లక్కీడ్రా కూపన్లను అందజేశారు. సోమవారం సాయంత్రం లక్కీడ్రా నిర్వహించగా ముగ్గురు పది గ్రాముల వెండి నాణేలు గెలుపొందారు. కార్యక్రమంలో మోహన్ గైక్వాడ్, మహేశ్, మూర్తి, నారాయణ, వీరేందర్‌చ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	99,300	వెండి(కిలో)	1,09,000
22 క్యారెట్స్	91,667	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	25	50	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	50	80
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	100	140	కరివేపాకు	40	60
కొత్తిమీర	40	60	చామగడ్డ	30	50
పుదీనా	70	100	చిక్కుడుకాయ	40	60

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 తొలిప్రేమ-11.00,1.30,4.30,7.30, 10.30
స్క్రీన్-2 అందాల రాక్షసి-11.00, 4.30
హౌస్‌ఫుల్-5(హిందీ)-1.35, 7.30, 10.30
హౌస్‌ఫుల్-5(హిందీ)-1.35, 7.30, 10.30
స్క్రీన్-3 అందాల రాక్షసి-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 హౌటూట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ)-11.00, 1.45, 4.30
హౌటూ ట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ ఇంగ్లీష్)-7.15,10.00
స్క్రీన్-2 హౌస్‌ఫుల్-5(హిందీ)-10.10, 4.25
జాన్ విక్-5-1.40
జాన్ విక్-5(ఇంగ్లీష్)-7.55, 10.40
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.10
స్క్రీన్-3 ది హంటర్: చాప్టర్-1-11.10
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.50
జాన్‌విక్-5-4.20
హౌస్‌ఫుల్-5(హిందీ)-7.05, 10.35
పాడేరు 12 మైలు-8.00
స్క్రీన్-4 జాన్‌విక్-5-11.30
కట్టప్ప జడ్జిమెంట్-2.15 - పాప-4.50
అందాలరాక్షసి-7.35, 10.45

దేవి తొలిప్రేమ | నటరాజ్ హౌస్‌ఫుల్-5 (హిందీ)

సంక్షిప్తం

మూగ జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు



డిచ్‌పల్లి: పశు వైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సోమవారం డిచ్‌పల్లి మండలం యానంపల్లి గ్రామంలో మూగజీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ తెలిపారు. తొలకరి జల్లులు కురవడం వల్ల వచ్చే కొత్త గడ్డి తినడం వలన గేదెలలో గొంతు వాపు వ్యాధి, ఆవులలో జబ్బవాపు వ్యాధి, గొర్లలో చిటుకు రోగం వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ధర్పల్లి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను బలి చేసుకోవద్దని ఎస్సై రామకృష్ణ అన్నారు. మండలంలోని దుబ్బాక గ్రామంలో సోమవారం మాదక ద్రవ్యాలపై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాలు ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలపై ప్రజలకు వివరించారు.

ముగ్గురు టీచర్లకు డిప్యుటేషన్

నిజామాబాద్ అర్బన్: నగరంలోని గోల్డెన్ జూబ్లీ పాఠశాలలో ముగ్గురు టీచర్లకు డీఈవో అశోక్ డిప్యుటేషన్ వేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులు తక్కువగా టీచర్లు ఎక్కువగా ఉండటంతో ఈ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలకు చెందిన ఎస్జీటీ అబీదా బేగంను వాల్మీకి నగర్ పాఠశాలకు, యభ్య తాహేర్‌ను ముజాహిద్‌నగర్‌కు డి జయశ్రీని ఖిల్లా ప్రభుత్వ పాఠశాలకు డిప్యుటేషన్‌పై పంపించారు.

బార్‌కు జరిమానా

ఖలీల్‌వాడి: నగరంలోని అర్సపల్లిలో ఉన్న ఎంఎస్ఆర్ బార్‌ను ఎక్సైజ్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. బార్‌లో మద్యాన్ని బయటకు విక్రయించడంతోపాటు మద్యం వివరాలను నమోదు చేయకపోవడంతో జరిమానా విధించినట్లు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో దిలీప్ తెలిపారు. నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న, సిబ్బంది ఉన్నారు.

ఈదురు గాలులకు షెడ్డు ధ్వంసం

మోపాల్: మండలంలోని ఎల్లమ్మ కుంటలో సోమవారం సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులకు రేకుల షెడ్డు ఎగిరిపోయింది. గ్రామానికి చెందిన కేతావత్ యాదగిరి గొర్రెల దానా నిల్వ కోసం షెడ్డు నిర్మించాడు. దీని వల్ల సుమారు రూ.12లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు యాదగిరి తెలిపాడు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

నిజామాబాద్ రూరల్: ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ అధ్యక్షతన ఎమ్మెల్యేను టీఎన్జీవోస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎన్జీవోఎస్ పక్షాన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.